ప్రజాశక్తి
బుధవారం 13 ఆగస్టు 2025 5
అనంతపురం




బిటిపిలోకి చేరిన నీరు

బిటిపిలో పెరుగుతున్న నీటిమట్టం

ప్రజాశక్తి-గుమ్మగట్ట

కర్నాటకలో కురుస్తున్న భారీ వర్షాలతో భైరవానితిప్ప ప్రాజెక్టుకు నీరు భారీగా చేరి నీటి మట్టం పెరుగుతోంది. బిటిపికి నీటి ఉధృతి పెరిగిన నేపథ్యంలో ఆర్డీవో వసంత్ బాబు మంగళవారం నాడు ప్రాజెక్టును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటిపి సాధారణ నీటిమట్టం 1655 క్యూసెక్కులు(55అడుగులు) కాగా ఇప్పటికే 1652 క్యూసెక్కుల నీరు చేరిందన్నారు. వరద ప్రవాహం 1964 క్యూసెక్కులు ఉందన్నారు. వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే రెండు, మూడు రోజుల్లో పూర్తి సామర్థ్యంతో బీటీ ప్రాజెక్టు నిండుతుందన్నారు. ప్రాజెక్ట్ అధికారులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ వరద ఉధృతమైతే దిగువకు వదలటానికి సిద్ధంగా ఉండాలే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆర్డీవో వెంట గుమ్మగట్ట తహశీల్దార్ రజాక్ వలి, వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలు..!

- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ముందుకు...
- సిపిఎం జిల్లా మహాసభల్లో నాయకుల పిలుపు
- కదిరిలో విజయవంతంగా సిపిఎం శ్రీ సత్యసాయి జిల్లా మహాసభలు
- జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చ
- భవిష్యత్తు కర్తవ్యాలపై దిశానిర్దేశం

బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

రాష్ట్రంలోనూ మతతత్వ విధానాలు
- వి.రాంభూపాల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలన ప్రజా పోరాటలు నిర్వహించాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. కదిరిలో నిర్వహించిన సిపిఎం శ్రీ సత్యసాయి జిల్లా 14వ మహాసభలు చైతన్య భరిత వాతావరణంలో కొనసాగాయి. భవిష్యత్తు కర్తవ్యాలపై నాయకులు చేసిన ప్రసంగాలు పార్టీ శ్రేణులను చైతన్యం చేశాయి. రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలను మరింతగా చేపట్టడంతో పాటు ప్రజా సంఘాలను ఏర్పాటు చేసుకుని మరింత ముందు కెళ్లాల్సిన అవసర ముందని నాయకులు పిలుపునిచ్చారు. మహాసభల్లో జిల్లా అభివద్ధి కార్మిక, వ్యవసాయ రంగ సమస్యలు, కూటమి ప్రభుత్వం హామీల అమలుపై ప్రతినిధులు చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించారు.


మహాసభల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా సిపిఎం 14వ మహాసభలు కదిరి పట్టణంలో మంగళవారం జరిగాయి. పట్టణంలోని ఎన్‌జిఒ హోంలో కామ్రేడ్ బడా సుబ్బిరెడ్డి, కామ్రేడ్ పోలా రామాంజనేయులు ప్రాంగణంలో మహాసభ, ప్రతినిధుల సభ జరిగాయి. జిల్లా నలమూలల నుంచి సిపిఎం ప్రతినిధులు మహాసభల్లో పాల్గొన్నారు. సిపిఎం జిల్లా నాయకులు ఇఎస్.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథులుగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ హాజరయ్యారు. ముందుగా సిపిఎం జెండాను రైతుసంఘం సీనియర్ నాయకుడు రాజారెడ్డి ఎగరవేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నాయకులు, ప్రతినిధులు అంజలి ఘటించారు. మహాసభల ప్రారంభం సందర్భంగా వి.శ్రీనివాసరావు ప్రసంగించారు.

కార్పొరేట్, మతోన్మాద పాలన
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



'ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో మతత్వ, కార్పొరేట్ విధానాలను అవలంభిస్తూ ప్రజల మధ్య చీలిక తెస్తున్నారు. పచ్చటి పొలాలను బలవంతంగా కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. ఓ వైపు ట్రంప్ భారతదేశంపై సుంకాల మోత మోగిస్తున్నా నోరమెదపకుండా ప్రధాని నరేంద్ర మోడీ పాలన సాగిస్తున్నారు. కార్పొరేట్, మతత్వ పాలన సాగిస్తున్నా ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి.' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో కర్నాటక రాష్ట్రం బెంగళూరు సిటీ మహాదేవపురం నియోజకవర్గంలో లక్ష పైచీలుకు దొంగ ఓట్లు సృష్టించారని, ఈ దొంగ ఓట్ల వ్యవహారంపై ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని భారత ఎన్నికల సంఘాన్ని నిలదీస్తున్నా ఇప్పటికీ సమాధానం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. అలా కాకుండా ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే విధంగా బిజెపి అడుగులకు మడుగులు వత్తుతూ పని చేయడం విచారకరం అన్నారు. ఈ వ్యవహారాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా తప్పుపడుతూ పార్లమెంట్‌ను కుదిపేస్తున్నాయన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న ఎంపీలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. వాస్తవాలను చెప్పేందుకు ప్రయత్నిస్తున్న వారిని అరెస్టు చేయడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడమే అన్నారు. మోడీ మూడవ సారి ప్రధాని అయ్యాక మతోన్మాద పాలనను మరింత ఎక్కువ చేశారన్నారు. దేశంలోని ముస్లిములను అణిచివేసే విధానాలను అధికం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలకు ఓటు హక్కు లేకుండా చేసేందుకు వారి పూర్వీకులు భారతదేశస్తులే అని నిరూపించుకోవాలంటే షరతులు విధిస్తుండడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా మోడీ అడుగులకు మడుగులు ఒత్తుతూ దాసోహం అనడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి రైతుల పచ్చ పొలాలను బలవంతంగా లాగేసుకుని కార్పొరేట్లకు అప్పగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుంచి వేల ఎకరాల భూములను లాగేసుకున్న ప్రభుత్వాలు ఒక్క పరిశ్రమను కూడా ఇంత వరకు ఏర్పాటు చేయలేదన్నారు. అంతర్జాతీయ కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చామని గొప్పలు చెప్పే పాలకులు పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలు, వారి ఉపాధి గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. పి4 జపం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాని వల్ల ప్రజలకు ఏమి మేలు జరుగుతుందో చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికీ కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే ఆలోచన తప్ప ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశం లేదన్నారు.


అమరవీరుల స్థూపం వద్ద వి.శ్రీనివాసరావు నివాళి

రాష్ట్రంలోనూ మతతత్వ విధానాలు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీజేపీ ఇక్కడ కూడా మతతత్వ పాలన సాగించే ప్రణాళికతో ముందుకెళ్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అడ్డుపెట్టుకుని బీజేపీ మతతత్వ విధానాలను అమలుచేస్తోందని విమర్శించారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడి జరిగితే అక్కడి మైనార్టీలు తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో క్వాంటమ్ సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటనలు చేస్తున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లోనే ఇది సాధ్యపడలేదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. రాజధాని ప్రాంతం కోసం రైతుల నుంచి తీసుకున్న 32,000 ఎకరాలు భూమి చాలదన్నట్లు ఇప్పుడు మళ్లీ రైల్వే స్టేషన్ కోసం 12 వేల ఎకరాలు భూమి తీసుకునేలా వ్యూహం అమలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో గత మూడు సంవత్సరాల ఉద్యమాలను సమీక్షించుకుని మహాసభల వేదికగా భవిష్యత్తులో తలపెట్టే ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన సిపిఎం పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జడ్పీ.శ్రీనివాసులు, జంగాలపల్లి పెద్దన్న, జిఎల్.నరసింహులు, లక్ష్మీనారాయణ, దిల్షాద్, పెనుగొండ హరి, ప్రవీణ్ కుమార్, శ్రీదేవి, జగన్మోహన్ పాల్గొన్నారు.

సిపిఎం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శిగా రామకృష్ణ


రామకృష్ణ

శ్రీ సత్యసాయి జిల్లా సిపిఎం 14వ మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా రామకృష్ణను ఎన్నుకున్నారు. ఈయనతో పాటు 11 మందితో నూతన కమిటీని ఎన్నుకొన్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా జడ్పీ.శ్రీనివాసులు, ఈఎస్.వెంకటేష్, జిఎల్.నరసింహులు, లక్ష్మీనారాయణ, దిల్షాద్, పెనుగొండ హరి, జంగాలపల్లి పెద్దన్న, జగన్మోహన్, ప్రవీణ్ కుమార్, శ్రీదేవిలను ఎన్నుకున్నారు. నూతన జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలు, కార్మిక వ్యవసాయ రంగ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. రాబోయే మూడు సంవత్సరాల లక్ష్యాలను నిర్దేశించుకుని అందరి సహకారంతో ముందుకెళ్తామన్నారు.

ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్


ఎస్‌టిఎఫ్‌ఐ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎస్‌వివి రమణయ్య, వి.కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు వి.గోవిందరాజులు డిమాండ్ చేశారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్‌టిఎఫ్ఐ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు అనుబంధంగా భారతదేశంలోని అన్నిరాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఎస్‌టిఎఫ్ఐ ఏర్పాటైందన్నారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకూ అనేక ఉద్యమాల్లో పాల్గొని విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నట్లు వివరించారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో సిపిఎస్, జిపిఎస్ యుపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, ఈశ్వరయ్య, కె.నాగేంద్ర, గంగాధర, పవన్, గౌస్, రోగప్ప తదితరులు పాల్గొన్నారు

పకడ్బందీగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు : ఎస్పీ

అనంతపురం క్రైం : అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరేడ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. పంద్రాగస్టును పురస్కరించుకుని నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీసు బలగాలు చేస్తున్న సాధనను ఎస్పీ మంగళవారం పరిశీలించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. ఆతర్వాత పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి సాయుధ బలగాలనుపరిశీలించారు. పంద్రాగస్టు రోజున సమర్థవంతంగా పరేడ్ నిర్వహించేందుకు అవసరమైన మెళకువలు, సూచనలు చేశారు. ఏ.ఆర్ సాయుధ పోలీసు బలగాలతో పాటు డాగ్ స్క్వాడ్ మరియు ఎన్ సి సి విద్యార్థులు సాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్‌బాషా, ఎఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

మాంసం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రకాష్ నాయుడు



అనంతపురం కలెక్టరేట్ : రాష్ట్ర మాంసం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా పరిమి ప్రకాష్‌నాయుడు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన నామినెటెడ్ పదవుల్లో జిల్లాకు చెందిన టిడిపి సీనియర్ నాయులు, చంద్రదండు వ్యవస్థాపకులు ప్రకాష్‌నాయుడును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. టిడిపి ప్రభుత్వంలో ఇదే పదవి చేపట్టిన నేపథ్యంలో తక్కువ కాలంలోనే ప్రభుత్వం దిగిపోయింది. టిడిపి కూటమి ప్రభుత్వం తిరిగి ఆయనకే పదవి కల్పించింది.

వీరశైవ లింగాయత్, లింగబలిజ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా స్వప్న



అనంతపురం సిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్, లింగబలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా స్వప్న శంకర్ నియమితులయ్యారు. మంగళవారం టిడిపి అధిష్టానం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించింది. ఇందులో భాగంగా సుదీర్ఘకాలంగా టిడిపి మహిళా విభాగంలో పని చేస్తున్న స్వప్నకు రాష్ట్ర వీరశైవ లింగాయత్, లింగబలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో స్వప్న మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు, అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న తనకు అధిష్టానం సరైన గుర్తింపు ఇచ్చిందన్నారు. తన బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తానన్నారు.

వికలాంగులు, వృద్ధపౌరుల కార్పొరేషన్ చైర్మన్‌గా నారాయణస్వామి



అనంతపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగులు, వృద్ధపౌరుల సహాయ కార్పొరేషన్ చైర్మన్‌గా గడికూటి నారాయణస్వామిని నియమిస్తూ టిడిపి ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటోందన్నారు. అన్నివర్గాల వారికి సమన్యాయం చేయడంలో ముందుంటుందన్నారు. పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈక్రమంలో తమపై నమ్మకంతో పార్టీ కల్పించిన బాధ్యతను బాధ్యతగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

ఢిల్లీ నుంచి యంగన్నపల్లి సర్పంచ్‌కు ఆహ్వానం



గుత్తి : ఢిల్లీలో ఈనెల 15వ తేదీన జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మండలంలోని యంగన్నపల్లి గ్రామ పంచాయతీ సర్పంచి పి.భరత్ కుమార్‌కు ఆహ్వానం అందింది. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు వినియోగించి యంగన్నపల్లి గ్రామ పంచాయతీని సర్పంచి అభివృద్ధి చేశారు. దీంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఆహ్వానం వచ్చినట్లు భరత్‌కుమార్ తెలిపారు.

ఆలం శిరీషకు రాజ్‌భవన్ ఆహ్వానం



నార్పల : ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో నిర్వహించే అట్ హోం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మండలంలోని బొందలవాడ సర్పంచు ఆలం శిరీషకు ఆహ్వానం అందింది. ఈమేరకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కార్యాలయం నుంచి సమాచారం వచ్చింది. రాష్ట్రంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు రాజ్‌భవన్‌లో అట్ హోమ్ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానిస్తారు. ఆలం శిరీష జడ్పిటిసిగా, జిల్లా పరిషత్ ఉమెన్, ఛైల్డ్ వెల్ఫేర్ స్థాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా సేవలు అందించిన విషయం తెలిసిందే. ఈమె చేసిన సేవలను గుర్తించి రాజ్‌భవన్‌కు ఆహ్వానించారు.

స్తంభాల రైల్వేబ్రిడ్జిలు నిర్మించండి

కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు విప్ కాలవ వినతి

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం ప్రాంతంలో బాక్స్ టైప్ గోడల స్థానంలో స్తంభాల నిర్మాణంతో రైల్వే బ్రిడ్జిలు పూర్తి చేయాలని విప్ కాలవ శ్రీనివాసులు కోరారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్ననరు విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందులో భాగంగా రాయదుర్గం బి అనంతపురం, రాయదుర్గం బి కనేకల్ రోడ్ మధ్యన అర్ధాంతరంగా ఆగిపోయిన రెండు రైల్వే బ్రిడ్జిల అంశాన్ని మంత్రికి క్షుణ్ణంగా వివరించారు. రాయదుర్గం పట్టణంగా మారినప్పటికీ, ఇక్కడి ప్రజల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనిపించే అనురాగం, సానుభూతి ఇంకా ఉందని తెలిపారు. బాక్స్ టైప్ గోడల నిర్మాణంతో రైల్వే బ్రిడ్జిలు నిర్మించడం వల్ల ఇప్పటి వరకూ ఐక్యంగా ఉన్న ప్రజలు భావోద్వేగంతో రెండు వేర్వేరు భాగాలుగా విడిపోయే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. ఇది అనవసరమైన కలహాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. అంతేగాకుండా ఈ ప్రాంతంలో చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్తంభాలతో రైల్వే బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో అనంతపురం, హిందూపురం ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఉన్నారు.


సోమన్నకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

త్వరలో జెఎన్‌టియులో 'స్కిల్స్ సెంటర్' ప్రారంభం : విసి

ప్రజాశక్తి-అనంతపురం

త్వరలోనే అడ్వంట్ గ్లోబల్ ఫౌండేషన్, అనంతపురం జెఎన్‌టియు సంయుక్తంగా జెఎన్‌టియులో డైరెక్టరేట్ అఫ్ ఫ్యూచర్ స్కిల్స్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారభించనున్నట్లు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు తెలిపారు. స్థానిక జెఎన్‌టియు విశ్వవిద్యాలయం ఆర్యభట్ ఆడిటోరియంలో క్వాంటం కంప్యూటింగ్‌పై మంగళవారం ఒక్కరోజు అధ్యాపకుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత పరిధిలోని అనంతపురం జెఎన్‌టియులో క్వాంటం టెక్నాలజీస్ రంగంలో మొట్ట మొదసారిగా ఈ సదస్సు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలికి అనుగుణంగా అధ్యాపకులు, విద్యార్థులకు మెలకువలు, నైపుణ్యం, సిక్స్ సిగ్మా మెథడ్ అమలు చేసేందుకు కావాల్సిన స్కిల్స్‌లో ప్రవేశం కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. క్యూ క్లెయిరావోయాన్స్ క్వాంటం లాబ్స్ అధినేత కల్నల్ సాయిశంకర్ క్వాంటం టెక్నాలజీ, ప్రాథమిక అంశాలు, ఎలా ఈ క్వాంటం కంప్యూటరింగ్‌ను విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలో అధ్యాపకులకు ఆసక్తి కరమైన ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎపి ఎస్‌వి సత్యనారాయణ, ఫ్యూచర్ స్కిల్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సి.శోభాబిందు, అడ్వెంట్ గ్లోబల్ పౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ భారతి పూడి, కిషోర్, దీపక్ ద్వివేది, మేనేజ్ జింగ్ డైరెక్టర్ ఎఐఆర్ఒ ముత్తు కరుప్పాన్, జెఎన్‌టియు రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, యూనివర్సిటీ డైరెక్టర్లు ఫ్యూచర్ స్కిల్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సి.శోభాబిందు, ఎస్‌వి సత్యనారాయణ, పిఆర్ భానుమూర్తి, పి.సుజాత, పద్మ సువర్ణ, ఆర్.కిరణ్మయి, జి.ప్రశాంతి, నాగప్రసాద్‌నాయుడు, బి.ఈశ్వర్‌రెడ్డి, ఎ.సురేష్‌బాబు, ఎపి శివకుమార్, జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, ఎ.ఆనందరావు, కె.మాధవి, కెఎఫ్ భారతి, జి.మమత, ఎం.రామశేఖర్‌రెడ్డి, శ్రీధర్, ఎం.అంకారావు, జె.శ్రీనివాసులు, అజిత, లలిత, మాజీ ఆచార్యులు వి.శంకర్, బి.సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విసి హెచ్.సుదర్శనరావు

నులిపురుగుల నివారణతో చిన్నారులకు ఆరోగ్యం

ప్రజాశక్తి-అనంతపురం

నులి పురుగులను నివారించడంతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అసిస్టెంట్ కలెక్టర్ సచిన్‌రహేర్ సూచించారు. మంగళవారం నగరంలోని రెవెన్యూ కాలనీలో ఉన్న సెయింట్ అగస్టీన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా చిన్నారులకు తానే స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల కడుపులో ఉండే నులి పురుగులను నిర్మూలిస్తే రక్తహీనత, బలహీనత, ఎదుగుదల లోపాలను నివారించవచ్చన్నారు. ఇందులో భాగంగానే జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు 4,750కిపైగా కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. మాత్రలు తీసుకోని పిల్లలకు తిరిగి ఈనెల 20వ తేదీన వేయనున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఇబి దేవి మాట్లాడుతూ జిల్లాలో 1 నుంచి 19ఏళ్లలోపు ఉన్న పిల్లలు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. అయితే మాత్ర వేసుకున్న తర్వాత ఏదైనా దుష్ప్రభావం కలిగితే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జి.నారాయణస్వామి, రాష్ట్ర ఎన్‌డిడి నోడల్ అధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ నాగేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సిహెచ్ సుజాత, కరస్పాండెంట్ సిస్టర్ మేరీ, ఎంఇఒ వెంకటస్వామి, యుపిహెచ్‌సి ఎంఒ రోహిత్‌నాయుడు, డెమో త్యాగరాజు, ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్, ఇన్‌చార్జి ఎంహెచ్ఒ రంగస్వామి, డిఇఐసిఎంఒ జగదీష్, మేనేజర్ డి.రజిత, సైకాలజిస్ట్ సుందర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

అసిస్టెంట్ కలెక్టర్ సచిన్‌రహేర్


విద్యార్థినులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్‌రహేర్

యువతలో ఎయిడ్స్‌పై అవగాహన పెంచాలి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రస్తుత సమాజంలో యువతకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన పెంచాలని డిఎంహెచ్ఒ డాక్టర్ ఇబి దేవి సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన జిల్లాలో సమగ్ర ఐఇసి ప్రచార కార్యక్రమాన్ని స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పచ్చజెండా ఊపి ప్రారంభించారు. స్థానిక డిఎంహెచ్ఒ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ తెలుగు తల్లి విగ్రహం మీదుగా అంబేద్కర్ సర్కిల్, జడ్జి బంగాళా మీదుగా తిరిగి డిఎంహెచ్ఒ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర ఐఇసి ప్రచార కార్యక్రమం జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో రెండు నెలల పాటు సాగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 400 పాఠశాలలు, 80కిపైగా కళాశాలల్లో హెచ్ఐవి, సుఖవ్యాధుల నియంత్రణ, మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగంపై కలిగే చెడు ప్రభావంపై వివరించనున్నట్లు తెలిపారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ హెచ్ఐవి సంక్రమించే మార్గాలు, హెచ్ఐవి/ఎయిడ్స్ చట్టం 2017పై అవగాహన కల్పించటం, హెచ్ఐవి సోకే అవకాశం ఉన్న మార్గాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించనున్నట్లు తెలిపారు. అనంతరం ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా నివారణ అధికారి ఓబులు, ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ సూపర్‌వైజర్ జివి రమణ, మురళీమోహన్, రిడ్స్ క్రిష్టప్ప, లింక్ వర్కర్ రమేష్, అనంత నెట్వర్క్ సిబ్బంది, టిఐ ఎన్‌జిఒ ప్రాజెక్టు మేనేజర్లు నరేష్, మహేష్, శ్రీనివాసరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, రమేష్, నీలకంత, ఎన్‌జిఒ సిబ్బంది అనిల్, కిరణ్, నూర్‌అహ్మద్, లోకేష్, సుధాకర్, రాధ, విద్యార్థినులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒ డాక్టర్ ఇబి దేవి


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ ఇబి దేవి

ప్రజాశక్తి
www.prajasakti.com

దొంగ ఓట్లు..నోట్లతోనే ఎన్డీయేకు అధికారం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

11 ఏళ్ల కిందట దేశానికి ఎన్నికైన ఎన్డీఏ ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ గుప్పెట్లో పెట్టుకొని పాలిస్తుందని, ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా దొంగ ఓట్లు దొంగ నోట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలు జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అధ్యక్షత జరిగాయి. బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ పాల్గొని మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో వేలాది కులాలు, మతాలు భాషలు మాట్లాడే వ్యక్తులు ఉంటే హిందుత్వాన్ని పాటించాలని, ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్ పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్షన్ కమిషన్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని, రాష్ట్రాల్లో ప్రతిప క్ష పార్టీల ఓట్లను తొలగించి ఎన్డీఏ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రం జాబితాలో చేర్చి ఎన్నికల నిర్వహించడం ఈసీ కి పరిపాటిగా మారిందని, దీనికి సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చార్జి సీట్లు వేయడం బెదిరింపులకు దిగడం ఎన్డీఏ పెద్దలకు పరిపాటిగా మారిందని అన్నారు. . రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ కర్ణాటకలోని ధర్మస్థలంలో వందలాదిమంది మహిళల శవాలు బయటపడుతుంటే ఎన్డీఏ ప్రభుత్వం నోరు మెదపడం లేదని మండిపడ్డారు.

రాజ్యాంగాన్ని సంరక్షించుకుందాం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప


సమావేశంలో మాట్లాడుతున్న ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-గుంతకల్లు

బిజెపి పాలనలో మసకబారుతున్న రాజ్యాంగ పరిరక్షణకు స్వాతంత్ర్య పోరాటం స్ఫూర్తితో ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప పిలుపునిచ్చారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక హంపిరెడ్డి భవనంలో 'స్వాతంత్ర్యోద్యమం – కమ్యూనిస్టుల పాత్ర' అనే అంశంపై బహిరంగ అధ్యయన వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న నల్లప్ప మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో కులం, మతం, ప్రాంతం, భాష అన్న తేడా లేకుండా బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని దేశం నుంచి తరిమివేసేలా ఉద్యమం సాగిందన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ 1920లో ఏర్పడినప్పటి నుంచి బ్రిటిష్ ప్రభుత్వం అనేక నిర్బంధాలను పెట్టినప్పటికీ వాటిని ఎదుర్కొని సామ్రాజ్యవాదం, పెట్టుబడుదారీ పాలక వర్గాలు, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను నిర్వహించిందని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ 1921లోనే దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్టమొదట పిలుపునిచ్చిందన్నారు. దేశానికి స్వాతంత్రం అంటే బ్రిటిష్ ప్రభుత్వం నుంచి అధికారాన్ని బదిలీ చేయడం కాదని, ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలంటూ డిమాండ్ చేశారన్నారు. అసమానతలు లేని రాజ్యం కావాలనే పోరాటాలు సాగించారన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో లేని ఆర్ఎస్ఎస్ ఈరోజు దేశాన్ని పాలిస్తూ మత రాజ్యాంగం చేయాలని చూస్తోందన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజాతంత్ర హక్కులు లేకుండా అణచివేసే పాలన సాగుతోందన్నారు. కార్పొరేట్, ప్రయివేటు శక్తుల చేతుల్లోకి దేశ సంపద వెళ్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, జగ్గలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌ను సమూలంగా నిర్మూలిద్దాం


మాట్లాడుతున్న జివి సుబ్బారెడ్డి

అనంతపురం : జెఎన్‌టియును సమూలంగా నిర్మూలిద్దామని జెఎన్‌టియు అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ సంచాలకులు జివి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జెఎన్‌టియు అనుబంధ తైల సాంకేతిక, పరిశోధనా సంస్థ యాంటీ ర్యాగింగ్ సెల్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ యాంటీ ర్యాగింగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నిబంధనలు, సూచనలను అనుసరిస్తూ ఉన్నత విద్యాసంస్థల్లో ర్యాగింగ్ అనే విష సంస్కృతిని సమూలంగా నిర్మూలించనున్నట్లు తెలిపారు. అంతేగాకుండా విద్యాసంస్థలను విద్యాభ్యాసానికి దోహదపరిచే ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించడానికి అవసరమైన అన్ని విషయాలను వివరించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన జీవితంలో ఉన్నతమైన విలువలను పునికిపుచ్చుకుని తోటి సహవిద్యార్థులకు ఎలాంటి అవరోధం కలిగించకుండా మానవతా దృక్పథంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి.గోపీనాథ్, డిప్యూటీ రిజిస్ట్రార్ బి.దుర్గాప్రసాద్, జెఎన్‌టియుఎ ఒటిపిఆర్ఐ యాంటీ ర్యాగింగ్ సెల్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

గుమ్మఘట్ట : మండల పరిధిలోని ప్రభుత్వ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని ఎంపిడిఓ రామకృష్ణ మంగళవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా భోజనం నాణ్యతపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ అబ్బాస్, హిందీ టీచర్ శ్రీదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ ఎఎస్ఐకు సన్మానం

బెలుగుప్ప : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న కుమార్‌స్వామిని మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శివ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎఎస్ఐ కుమార్‌స్వామి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కందిపంటను సాగు చేసుకోండి

నార్పల : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా రైతులు ప్రత్యామ్నాయ పంటగా కందిని సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి సూచించారు. మంగళవారం మండల కేంద్రం పరిధిలో సాగు చేసిన టమోటా పంటను పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. సాధారణంగా ఖరీఫ్ సీజన్‌లో మండల వ్యాప్తంగా 3500 హెక్టార్లలో వేరుశనగ సాగు చేసేవారన్నారు. అయితే ఈసారి వర్షాలు సరిగా కురవకపోవడంతో కేవలం 500 హెక్టార్లలో మాత్రమే సాగైందన్నారు. అదికూడా వర్షాధారం ఉన్న రైతులే ఎక్కువగా సాగు చేశారన్నారు. ఖరీఫ్ సీజన్‌లో పంట వేసుకోని రైతులు ఈ వర్షాలకు కంది సాగు చేసుకోవచ్చన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటిపై అసత్య ఆరోపణలు తగదు

అనంతపురం సిటీ : గత 20 ఏళ్లలో ఎన్నడూ చేయలేని అభివృద్ధిని సంవత్సర కాలంగా చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదని ఎపి తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని 'మీఇంటికి – మీ ఎమ్మెల్యే' కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ప్రజానాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను చూసి ప్రతిపక్ష నేతలకు మింగుడు పడటం లేదన్నారు. దీంతో నిత్యం ఏదో ఒక అసత్య ప్రచారం చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేయాలని చూస్తున్నారన్నారు. ఇలాంటివి ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని విమర్శలు చేయాలని సూచించారు.

'శ్రీవాణి' విద్యార్థులకు ఇన్ఫోసిస్ కంపెనీ శిక్షణ

అనంతపురం : నగరంలోని శ్రీవాణి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులకు ఇన్ఫోసిస్ కంపెనీ ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు. ఎసిటి అకాడమీ ఆధ్వర్యంలో ఈ కామర్స్‌పై ఇవ్వనున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ వనజ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ రత్నాకర్, సిఎఒ సుధాకర్, వైస్ ప్రిన్సిపాళ్లు సుధీర్‌రెడ్డి, నాగరాణి, కాలేజ్ స్టాఫ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అరెస్టు అక్రమం

రాయదుర్గం : లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు కేంద్ర ప్రభుత్వ పిరికిపంద చర్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోరి నాగరాజు మంగళవారం ఖండించారు. అక్రమ అరెస్టులతో నిజాన్ని దాచలేరన్నారు. గాంధీ కుటుంబాలకు అక్రమ అరెస్టులు కొత్తవి కాదని, దేశ స్వాతంత్ర్యం కోసం అనేక సంవత్సరాలు జైలు జీవితం, దేశ సమైక్యత కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం అని గుర్తు చేశారు. అలాంటి అరెస్టులకు కాంగ్రెస్ భయపడదన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తమ నాయకుడు రాహుల్ గాంధీ ప్రశ్నించిన ఓట్ల చేర్పుపై నిజానిజాలను బయటకు తీయాలని డిమాండ్ చేశారు.

టిడిపి టౌన్ కన్వీనర్‌కు సన్మానం

కుందుర్పి : టిడిపి కుందుర్పి టౌన్ కన్వీనర్‌గా వరుసగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన చెల్లూరు రంగనాథను మంగళవారం ఘనంగా సత్కరించారుతీ సందర్భంగా రంగనాథ మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నందుకు గుర్తించి మూడోసారి ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు మండల ఇన్‌ఛార్జి ధర్మతేజ, మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ధనుంజయ, మండల నాయకులు రాఘవేంద్ర బాబు, ఎర్రగుంట ఆనంద్, తాహిర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఓబయ్య, ఆయకట్టు ఛైర్మన్ రామమూర్తి నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, వార్డు మెంబర్ బంగారు నారాయణప్ప, శ్రీరాములు, బేల్దారి వెంకటేశులు, గోసి మర్రిస్వామి, ఆరూడప్ప, హరి, దిలీప్, శరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వడ్డీతోనే రుణాలు రెన్యువల్ చేయాలి

రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా



ధర్నా చేస్తున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు

మండలంలోని రైతులు తీసుకున్న బంగారు, క్రాప్ లోన్లను కేవలం వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బిహెచ్ రాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు ముందు ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని రైతులు పెట్టుబడి ఖర్చులకు వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు చేసి సాగు చేస్తున్నారన్నారు. మరికొందరు ఉన్న కొద్ది బంగారం బ్యాంకుల్లో తాకట్టు పెట్టి కష్టపడి పంటలు పండిస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో దిగుబడులు రాక అప్పులు అధికమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వాలు ఆదుకోవాల్సి ఉందన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి రైతుల బంగారు, పంట రుణాలు వడ్డీ కట్టించుకుని రెన్యూవల్ చేయాలని, బ్యాంకులకు వచ్చిన సర్కులర్లను తెలుగులో నోటీస్ బోర్డులో పెట్టాలని, ప్రతి రైతుకూ కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు మార్టిగేజ్ (తాకట్టు) లేకుండా రూ.5లక్షల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేస్తామని బ్యాంకు మేనేజర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సోముశేఖర్, రైతుసంఘం మండల నాయకులు రాము, జయమ్మ, సువర్ణమ్మ, వెంకటమ్మ, దేవయ్య, చెన్నయ్య, నారాయణరెడ్డి, వెంకటేష్‌నాయక్, రామునాయక్, వరలక్ష్మి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

అనంతపురం క్రైం : ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పోలీసులు గ్రామసభలు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మహిళల భద్రత–రక్షణ చట్టాలు, శక్తి యాప్, రోడ్డు సేఫ్టీ నిబంధనలు, సైబర్‌నేరాల–అనర్థాలు, గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాటి దుష్పరిణామాలపై వివరించారు. ముఖ్యంగా నాటుసారా, మద్యం రవాణా, మట్కా, పేకాటకు దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు, సమస్యల జోలికెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని ఆయా పోలీసుల విజ్ఞప్తి చేశారు. ఏదైనా పోలీసుల తక్షణ సేవలు కోసం డయల్ 100/112 సేవలు వినియోగించుకోవాలనాన్రు. సైబర్ నేరాల బారినపడితే టోల్ ఫ్రీనంబర్ 1930కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

శింగనమల : పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సిహెచ్ డాక్టర్ శంకర్‌నాయక్ సూచించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండంలోని తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పాఠశాలలు, కళాశాల, అంగన్వాడీల్లో ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతోపాటు పోషకాహారం తీసుకోవాలన్నారు. అప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, ఎంఇఒ శివప్రసాద్, సిహెచ్ఒ గంగాధర్, పిహెచ్ఎన్ గేస్ లలిత, సూపర్‌వైజర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

బొమ్మనహాల్ : శ్రావణమాసం నాలుగవ మంగళవారాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నేమకల్ గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారికి రాగి కవచం, సువర్ణ కిరీట ధారణ, తమలపాకల పూజ, కుంకుమార్చన, పుష్పాభిషేకం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అనిల్‌స్వామి తెలిపారు. స్వామి దర్శనార్థం కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో స్వామి దర్శనానికి దాదాపు మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు అన్నదానం చేసినట్లు ఆలయ అధికారి నర్సింహారెడ్డి తెలిపారు.

ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

గుత్తి : స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్‌స్టేషన్‌ను ఉప కమిషనర్ పి.నాగమద్దయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా నవోదయం 2.0 స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారీ కేంద్రాలపై నిరంతరం దాడులు నిర్వహించాలని ఆదేశించారు. బైండోవర్లు, పెండింగ్ అరెస్టులు పూర్తి చేయాలన్నారు.సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. నవోదయం 2.0 విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ సహాయ సూపరింటెండెంట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) ఎం.శ్రీరామ్, సీఐ కె.ఉమాదేవి, ఎస్ఐలు పి.గోపాల్, అస్లాంబేగ్, హెడ్ కానిస్టేబుల్ సి.వెంకటనారాయణ, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: RAYADURG

O.S.No. 173/2021

Between:
E. Vani Sree & Another ...Plaintiffs
AND
K. Ramakrishna & others ...Defendant

NOTICE TO DEFENDANT

TO,
D3: K.Geetha, D/o.K.Ramakrishna, Sree Rangapuram Camp, BommanahalMandal, Ananthapuramu Dist.

Please take notice that the above named plaintiffs have filed the above suit against you and others for partition and separate possession of their share in the plaint schedule mentioned properties and the same is posted to 11.09.2025 for your appearance. So you are hereby directed to appear before the above Court at 10-30 A.M. on 11.09.2025 either in person or through the Counsel without fail, with all documentary evidence on which you propose to defend in the above matter. If you fails to appear on that day you will be set ex parte and the matter will be determined ex parte.

(By order of the Court)
SRI C. NAGARAJU
Smt. B. MAMATHA
Advocates, Rayadurg.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : TADIPATRI

O.S NO:466/2024

Between:
V.Pulla Reddy ...Plaintiff
V/S
B.Vijaya Bhaskar Reddy and 8 others ...Defendants

Summons to the Defendants No.3 and 5

D3: Yerragudi Lakshmi Devamma W/o Krishnayya H.No.3/108, Reddivaripallem, Tadipatri-515411, Ananthapuramu Dist.
D5: Yerragudi Mallesh S/o Y.Krishnayya, H.No.3/108, Reddivaripallem, Tadipatri-515411, Ananthapuramu Dist.

పై దావాలో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 19-08-2025వ తేదిన ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొవలెను. లేని యెడల పై దావాను పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.ADI SESHA REDDY,
Advocate for the Plaintiff,
TADIPATRI

మహారాజశ్రీ నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, కర్నూలు at నంద్యాల

A.S. No. 44/2020 in O.S. No.255/2013

(1). గాజుల మహేంద్ర మరియు 2 ఇతరులు ...అప్పీలుదార్లు

-versus-

(1). శ్రీ నాగ లింగేశ్వరస్వామి టెంపుల్, రేప్రేసేంట్ బై ఇట్స్ మేనేజింగ్ ట్రస్టీ మరియు 8 ఇతరులు ...రెస్పాండెంట్లు

8 వ రెస్పాండెంట్ కు అప్పీల్ సమన్సు

8 వ రెస్పాండెంట్ : శ్రీమతి కదిరి నిర్మల, లేట్ గాజుల చంద్ర శేఖర్ కోడలు, భర్త లేట్ రాజశేఖర్, H.No.20/212-A6, హనుమేష్ నగర్, 22 వార్డ్, గుంతకల్లు పట్టణం, అనంతపురము జిల్లా,

పైన తెలిపిన అప్పీల్ దశలో మూడవ రెస్పాండెంట్ గా ఉన్న మీ మామ గాజుల చంద్ర శేఖర్ గారు మరణించిన కారణంగా, అయన కుమారుని భార్య అయిన మిమ్ములను సదరు అప్పీల్ నందు 8 వ రెస్పాండెంట్లు గా చేర్చి, సదరు అప్పీల్ సమ్మన్లు అనేక మార్లు మీకు కోర్టు మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపినను, మీకు చెరకపోవడం చేత, గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటిసులు పత్రికా ముఖముగా ప్రకటించి, మీకు తెలియజేయడం ఏమనగా, పైన తెలిపిన అప్పీల్ లోని అంశాలపైన మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 08.09.2025 వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు వ్యక్తిగతముగా గానీ, లాయర్ల ద్వారా గానీ, పైన తెలిపిన గౌరవ కోర్టు వారి యందు హాజరు అయి తెలుపుకోవలెను. అట్లు రానంతట, పైన తెలిపిన అప్పీల్ ను మీ పరోక్షమందు, గౌరవ కోర్టు వారు తీర్మానించెదరు.

(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 08.09.2025
సమయం : ఉదయం 10.30 గంటలకు

ఇట్లు
ఎస్.వి.యన్.హరి ప్రసాద్ రెడ్డి,
అప్పీల్ దారుల తరపున అడ్వకేట్, నంద్యాల.
సెల్ : 9848147132

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) నంద్యాల కోర్టులో,

I.A. No: 289/2021 IN O.S. No:1/2019

బత్తుల సోమశేఖర్. ...Petitioner/Proposed defendant No. 11
V/s
బైరి కృపావతి మరియు ఇతరులు. ...Respondents/Plaintiffs and defendants

To,
రెస్పాడెంటు నెం: 6
పాలాజి శ్రీకాంత్, S/o. పి.దావిద్,
R/o. ఇంటి నెం: 8-187, బండిమోటు వీది, గుత్తి, ఆర్.యస్. అనంతపురం జిల్లా.

6వ రెస్పాడెంటుకు I.A. నోటీసు

పిటీషనర్ 11వ ప్రతివాదిగా చేరుటకు పిటీషనర్ I.A. No: 289/2021 IN O.S. No:1/2019 పిటీషన్ దాఖలు చేసియున్నారు. పైన తెలిపిన పిటీషన్ మీ హాజరు నిమిత్తము 21-08-2025 వ తేదీ కి వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తెలిపిన తేదీన ఉదయం 10:30 గం॥లకు కోర్టువారి ఎదుట స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై 6వ రెస్పాండెంటు అయిన మీకు ఏమైన ఆక్షేపనలు ఉన్నయడల తెలుపుకొనవలయును, లేనియడల మీకు పరోక్షముగా విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 21-08-2025

ఇట్లు
(బి. రామమోహన్ రెడ్డి),
పిటీషనర్ తరుపు న్యాయవాది, నంద్యాల

గ్రంథాలయ పితమహుడు రంగనాథన్‌కు నివాళి


రంగనాథన్‌కు నివాళులర్పిస్తున్న అనంతలక్ష్మి ప్రతినిధులు

ప్రజాశక్తి-అనంతపురం

గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం అనంతపురం సమీపవంలోని అనంతలక్ష్మి కళాశాలలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ అనంతరాముడు, వైస్ ఛైర్మన్ రమేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, గ్రంథాలయాధికారి బి.రామాంజనేయులు, ఉప గ్రంథాలయాధికారి వన్నూర్‌వలి, గ్రంథాలయ సహాయకులు సుధారాణి, సంజీవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో పితామహుడు ఎస్అర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కావేరి, సిబ్బంది వెంకటేష్, సామాజిక సేవా కార్యకర్త ప్రసాద్, కోనారెడ్డి, పాఠకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రోటరీపురం వద్ద ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రంథాలయ పితామహులు ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ విశిష్టతను అతిథులు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నంది అవార్డు గ్రహీతకు సన్మానం



అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న ప్రజానాట్య మండలి సభ్యులు

ప్రజాశక్తి-గుంతకల్లు

చెక్కభజనలో నంది అవార్డు అందుకున్న పట్టణానికి చెందిన కళాకారిణి చిత్ర (హిజ్రా)ను సిపిఎం అనుబంధ ప్రజానాట్య మండలి నాయకులు మంగళవారం స్థానిక హంపిరెడ్డి భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి జిల్లా బాధ్యులు కృష్ణమూర్తి మాట్లాడుతూ గుంతకల్లుకు చెందిన కళాకారిణి చిత్ర (హిజ్రా) నంది అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో గొప్ప ప్రాచుర్యం పొందిన ముఖ్యంగా మన రాయలసీమ ప్రాంతంలోనే ఎక్కువ ఆదరణ పొందిన చెక్కభజన నుంచి చిత్ర (హిజ్రా) నంది అవార్డు అందుకోవడం ప్రశంసనీయమన్నారు. చిత్ర ఇలాంటి కళలలో మరిన్ని అవార్డులు అందుకోవాలని అత్యుత్తమ గాయనిగా ఎన్నో శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి కళాకారులను ప్రభుత్వం గుర్తించి వీరికి ఆర్థిక చేయూతను ఇవ్వడమే కాకుండా అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిజి రావు విజ్ఞాన కేంద్రం పట్టణ కన్వీనర్ సురేంద్ర బాబు, ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు జ్యోతి, కెవిపిఎస్ జిల్లా నాయకులు జగ్గలి రమేష్, ఐద్వా సంఘం నాయకులు షకీరా, సుగుణ, సరస్వతి, సిపిఎం నాయకులు సాకే నాగరాజు, రామునాయక్, షాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రణయ్‌రెడ్డి వివాహ ఏర్పాట్లు


ముస్తాబవుతున్న వివాహ వేదిక

ప్రజాశక్తి-అనంతపురం

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు ప్రణయ్‌రెడ్డి వివాహ ఏర్పాట్లు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీలోని ఇంద్రప్రస్థాన ప్రాంగణంలో చకచకా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఒకవేళ వర్షం వచ్చినా తడవకుండా జర్మన్ టెక్నాలజీతో తీర్చిదిద్దుతున్నారు. విఐపి గ్యాలరీ, సాధారణ ప్రజలకు మరో గ్యాలరీ భోజనశాలలు సిద్ధం చేస్తున్నారు. వాహనాలకు పార్కింగ్‌కు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 50వేల మందికి అంచనాతో సరిపడా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్ రానున్న నేపథ్యంలో హైవే పక్కన శివారెడ్డి స్థలంలో హెలిప్యాడ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన రహదారి నుంచి రుద్రంపేట మీదుగా రామ్‌నగర్ ఎనభై అడుగుల రోడ్డు గుండా వివాహ ప్రాంగణం వద్దకు చేరుకునేలా రూట్ మ్యాప్ ఖరారు చేయనున్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (సీనియర్ డివిజన్) : GOOTY

E.P. No. 33/2024 in O.S. No. 186/2017

Between:
BETWEEN:-
1. Rachamalla Jalandhar Reddy since died by his L.Rs
2. Rachamalla Vasundhara Devi
3. Rachamalla Yamuna
4. Rachamalla Sai Poornima
5. Rachamalla Harshavardhan Reddy

...DECREE HOLDERS
AND
Gajjala Sreerami Reddy ...JUDGMENT DEBTOR

NOTICE TO THE JUDGMENT DEBTOR

To,
Gajjala Sreerami Reddy, S/o G.Pulla Reddy, Aged about 60 years, Retired Head Constable in R.P.F. Guntakal. R/o D.No. 12/A-420, Sathyanarayanapeta, Kasapuramu Road, Guntakal Town and Mandal, Ananthapuramu District.

ORDER 21 RULE 64 & 66 OF C.P.C

డిగ్రీ హోల్డర్లు తమకు రావలసిన E.P మొత్తము వసూలు చేయుటకు జప్తి చేసిన E.P షెడ్యూలు ఆస్తిని వేలము వేయవలసినదిగా పై కోర్టు నందు అర్జీదాఖలు చేసియున్నారు. సదరు అర్జీలో విక్రయ తేదిని నిర్ణయించడానికి మీ యొక్క హాజరు నిమిత్తము 26.08.2025 తేదీకి వాయిదా వేసియున్నారు. అందులకు నీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల సదరు దినము పై కోర్టు నందు స్వయంగా కాని, వకీలు ద్వారా కాని ఉదయం 10.30 గంటలకు హాజరై ఆక్షేపణలు ఏమైనా వున్న తెలుపవలయును లేని యెడల నీ పరోక్షము నందు పై అర్జీని విచారించి తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
G.VIJAYA BHASKAR,
ADVOCATE FOR D.Hrs.
MOBILE No. 9441074591

చంద్రబాబుతో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఆదినారాయణ



సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

ప్రజాశక్తి-శింగనమల

ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎపి నాయీబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ అన్నారు. నాయీ బ్రాహ్మణుల దుకాణాలకు ఉచిత విద్యుత్ జీవో విడుదల చేయడంపై మంగళవారం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద బెంగళూరు హెయిర్ సెలూన్ దుకాణంలో సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన సిఎం చంద్రబాబు ఉచిత విద్యుత్‌ను 200 యూనిట్ల వరకూ పెంచి అందిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం.మల్లికార్జున, ఎం.వెంకటప్ప, నరసింహులు, మునికుమార్, జి.సత్యనారాయణ, అనిల్‌కుమార్ యాదవ్, కాయల సురేష్‌యాదవ్, జడేజా శంకర్‌నారాయణ, రేషన్ డీలర్లు మసూద్‌వలి, శివయాదవ్, యూనిట్ ఇన్‌ఛార్జి మునీంద్ర, శంకర్‌గౌడ్, నన్నేసాబ్, తలారి నరేష్, నీలకంఠ, ఈశ్వరయ్య, నారాయణస్వామి, రంగనాయకులు, బాలకృష్ణ రాజు, గురుప్రసాద్, రామసుబ్బన్న, మునిరాజు, పిల్లు సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

అరటి సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జీవాగ్రో కంపెనీ జనరల్ మేనేజర్ సుధాకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో రైతులకు అరటి సాగులో యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పండించే అరటి పంటకు ప్రపంచ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. నీటి సౌకర్యం కలిగిన ప్రతి రైతు అరటి సాగు చేయాలని సూచించారు. గెల దిగుబడికి నాణ్యతకు ప్లాంటికం షిప్టన్ తదితర మందులు వాడితే మంచి ఫలితం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాజేష్, కుళ్లాయప్ప, వైభవి, రెడ్డిపల్లి, జంతులూరు, నీలారెడ్డిపల్లి, కొర్రపాడు, రోటరీపురం, చదుల్ల, రైతులు పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన రైతులు

నేరాలు ఘోరాలు

యువకుడు అనుమానాస్పద మృతి

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని మల్లాపురం సమీపంలోని నరసింహస్వామి ఆలయం ఎగువ భాగాన కైలేష్ (19) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు మంగళవారం గుర్తించారు. గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామానికి చెందిన కైలేష్ రాయదుర్గంలోని దుస్తుల దుకాణంలో పని చేసేవాడు. కైలాస్ తల్లి చాలాకాలం క్రితం మృ చెందింది. తండ్రికి దూరంగా తాత ఓబన్న దగ్గర కైలేష్ ఉండేవాడని బంధువులు తెలిపారు. అయితే మూడు రోజులుగా కనిపించడం లేదని సామాజిక మధ్యమాలతో పాటు పోలీస్‌స్టేషన్లోనూ బంధువులు ఫిర్యాదు చేశారు. ఈనేపథ్యంలో మంగళవారం చెట్టుకు ఉరేసుకుని ఉన్న కైలేష్‌ను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కైలేష్ మృతిపై బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ పోలీసులపై దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

అనంతపురం క్రైం : ట్రాఫిక్ పోలీసులపై దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 7 వ తేదీన స్థానిక బళ్లారి బైపాస్ సర్కిల్ లో ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంకన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. రూరల్ పరిధిలోని కురుగుంటకు చెందిన రంగా రాజారెడ్డి మద్యం సేవించి మోటారు సైకిల్ నడుపుతున్నట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్ధారించారు. ఆ సందర్భంగా రంగా రాజారెడ్డి ట్రాఫిక్ పోలీసులపై దాడికి పాల్పడి విధులకు ఆటంకం కల్గించాడు. అక్కడ విధుల్లో ఉన్న అనంతపురం ట్రాఫిక్ పోలీస్ భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక నాల్గవపట్టణ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కల్గించడమే కాకుండా దాడికి పాల్పడిన రంగా రాజారెడ్డిని అరెస్టు చేసి గౌరవ కోర్టు ఉత్తర్వులు మేరకు14 రోజుల పాటు రిమాండ్ తరలించామని సి.ఐ జగదీష్ తెలిపారు. అతని టూవీలర్ కూడా సీజ్ చేశామన్నారు.